ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.05.2024 సమయం : 13:10 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు జరిగే నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.
2. సన్నబియ్యం టెండర్లలో 11 వందల కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వహణ అధ్యక్షుడు తారకరామారావు ఆరోపించారు.
3. ఆధార్ వివరాలను ఉచితంగా అప్ డేట్ చేసేందుకు జూన్ 14 చివరి తేదీగా.. UIDAI నిర్ణయించింది.
4. తెలంగాణపై రెమాల్ తుఫాన్ ప్రభావం లేనప్పటికీ, ద్రోణి ప్రభావం వల్ల రాగల 24 గంటల్లో వర్షాలు పడవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.

**POLLING:** రేపు జరిగే నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఈ నియోజకవర్గం పరిధిలోని వరంగల్ , హన్మకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి , భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం, యాదాద్రి భువనగిరి , సూర్యాపేట, నల్గొండ, సిద్ధిపేట జిల్లాల్లో 4లక్షల 63 వేల మందికి పైగా పట్టభద్రులు ఓటు హక్కు వినయోగించుకోవాల్సి ఉంది. మొత్తం 12 జిల్లాల పరిధిలో 605 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 118 , సిద్ధిపేటలో అతి తక్కువగా 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇటీవలే లోక్ సభ ఎన్నికలు జరిగినందున రేపటి పోలింగ్ లో ఓటు వినియోగించుకునేవారు ఎడమ చేతి మధ్య వేలిపై సిరా

గుర్తు వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. పోలింగ్ నిర్వహణ కోసం దాదాపు 15 వేల మంది సిబ్బందిని నియమించారు. మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న , బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి , బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్ రెడ్డి పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ , సీపీఎమ్, తెలంగాణ జనసమితి పార్టీలు మద్దతు తెలిపాయి.**(DESK)**

**POLLING NALGONDA :** నల్గొండ జిల్లాలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఏర్పాట్లపై మా విలేకరి రామకృష్ణ అందిస్తున్న వివరాలు..వాయిస్ కాస్ట్**(PTC)**

**POLLING WARANGAL :** వరంగల్ జిల్లాలో ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మా విలేకరి వీణావాణి అందిస్తున్న వివరాలు.. వాయిస్ కాస్ట్ **(PTC)**

**POLLING HANAMKONDA :** హన్మకొండ జిల్లాలో ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఏర్పాట్లపై సహాయ ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి ఆకాశవాణితో మాట్లాడుతూ.. (బైట్) **(PTC)**

**POLLING KHAMMAM :** ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఏర్పాట్లపై మా విలేకరి ఫణికుమార్ అందిస్తున్న వివరాలు... వాయిస్ కాస్ట్ **(PTC)**

**POLLING MHBD :** ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్ నుంచి బ్యాలెట్ బాక్సులు , ఎన్నికల సామాగ్రి పంపిణీని ప్రారంభించారు. మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ నిర్వహిస్తారని మా విలేకరి పురుషోత్తం తెలియజేస్తున్నారు.**(PTC)**

**TUMMALA :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, వాటిని కచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ , మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు . గత ఐదు నెలలుగా రైతు సంక్షేమ పథకాల అమలుపై సారించి , నిరంతర సమీక్షల ద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఒక ఇంటర్వ్యూ లో తెలిపారు . ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం ఖాయమని పునరుద్ఘాటించారు . ఈ వానాకాలం సీజన్ నుంచే పంట సాగు చేసేవారందరికీ రైతు భరోసా అమలు చేస్తామని , జులైలో ఎకరానికి ఏడు వేల 500 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. **(DESK)**

**CM REVANTH ON DRUGS :** రాష్ట్రంలో గంజాయి , డ్రగ్స్పై ఉక్కుపాదం మోపాలని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనుమానిత ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని , గంజాయి, డ్రగ్స్ సరఫరా వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు . హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ముఖ్యమంత్రి నిన్న తొలి సారి సందర్శించి దాని పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. డ్రగ్స్ కేసుల్లో సెలబ్రిటీలు సహా ఎంత పెద్ద వారున్నా ఉపేక్షించొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు . అవసరమైతే యాంటీ డ్రగ్స్ టీమ్స్ను ఏర్పాటు చేయాలని సూచించారు. **(PN)**

**KTR :** తెలంగాణ పౌరసరఫరా శాఖలో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు తారకరామారావు ఆరోపించారు. సన్నబియ్యం టెండర్లలో 11వందల కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతోందని ఆయన ఈరోజు హైదరాబాద్ లో మీడియా సమావేశంలో అన్నారు. ధాన్యం విక్రయం కోసం జనవరి 25న కమిటీ వేసి టెండర్లు పిలిచారని, మొత్తం ప్రక్రియను ఒక్కరోజులోనే పూర్తి చేయడంలోనే ఆంతర్యం ఏమిటని ఆయన

ప్రశ్నించారు. గ్లోబల్ టెండర్లను పిలిచి మొత్తం నాలుగు సంస్థలకే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. కేంద్రీయ బండార్ సంస్థను గత ప్రభుత్వం బ్లాక్ చేసిందని , కానీ ఇప్పుడు , కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలను మార్చి ఆ సంస్థకే టెండర్ ఇచ్చిందని తారకరామారావు ఆరోపించారు. ధాన్యాన్ని ఒప్పందం చేసుకున్న దానికంటే అనాధికారికంగా ఎక్కువ చెల్లించాలని ప్రభుత్వం మిల్లర్లను బెదిరిస్తుందని కూడా కేటీఆర్ పేర్కొన్నారు.**(DESK)**

**AADHAR :** ఆధార్ వివరాలను ఉచితంగా అప్డేట్ చేసేందుకు జూన్ 14 చివరి తేదీగా యూఐడీఏఐ నిర్ణయించింది . జూన్ 14 తర్వాత ఆధార్ అప్డేట్ చేసుకొనేవారు రుసుము చెల్లించాల్సి ఉంటుందని యూఐడీఏఐ తెలిపింది . గత పదేళ్లుగా ఆధార్కార్డును ఎలాంటి అప్ డేట్ చేసుకోనివారు ఈ ఉచిత అప్డేట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. అయితే జూన్ 14 తర్వాత ఇప్పుడున్న పాత ఆధార్ కార్డు పనిచేయకుండా పోతుందని జరుగుతున్న ప్రచారాన్ని యూఐడీఏఐ ఖండించింది.**(DESK)**

**REMAL TUFAN :**తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాన్ మరింత బలపడి తీవ్ర తుపాన్గా మారింది . ఇది ఉత్తర దిశగా కదులుతూ నేటి అర్ధరాత్రి సాగర్ ద్వీపం, ఖేపుపరా మధ్య బంగ్లాదేశ్ను ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరం వద్ద తీరం దాటే అవకాశం ఉందని తుపాను హెచ్చరిక కేంద్రం తెలిపింది . తెలంగాణా పై తుపాను ప్రభావం లేకపోయినప్పటికీ.. రాజస్థాన్, విదర్భ, తెలంగాణ మీదుగా బంగాళాఖాతం వరకు విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావంతో వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ సూచించింది. **(DESK)**

**IPL :** 2024 ఐపీఎల్ ఫైనల్స్ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సన్ రైజర్స్ హైదరాబాద్ , కోల్ కత్తా నైట్ రైడర్స్ ఈ రాత్రి చెన్నైలో జరిగే ఫైనల్స్ లో తలపడుతాయి. రాత్రి ఏడున్నరకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. లీగ్ మ్యాచ్ లతో పాటు ప్లేఆఫ్స్ లో కూడా రాణించిన ఈ రెండు అత్యుత్తమ జట్లు ఫైనల్స్ లో పోటీ పడుతుండటంతో ఫలితం ఆసక్తి రేపుతోంది.**(DESK)**

**RUNNING GAMES :** తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ , యూత్, కిడ్స్ రన్నింగ్ పోటీలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సిరిసిల్లలో జూన్ 1 నుంచి జరుగుతాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కాల రామారావు, ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ తెలిపారు. అండర్ 8, 10, 12, 14, 16, 18, 20, గ్రూపులకు సిరిసిల్ల లోని మినీ స్టేడియంలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపిన 30 మంది క్రీడా కారులను ఎంపిక చేసి జూన్ 6 నుంచి హన్మ కొండలో జరిగే జాతీయ పోటీలకు పంపించనున్నట్టు తెలిపారు. **(PTC)**

**USTAVALU :** మంచిర్యాల జిల్లా నస్పూర్ లో బీరన్న స్వామి బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జిల్లాలో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురేఖ ఈరోజు ఉత్సవాల్లో పాల్గొన్నారు. **(PTC)**

**DISASTER :** హైదరాబాద్ నగరంలో వర్షాకాలంలో మాత్రమే కాకుండా సంవత్సరం పొడవున వర్షాలు, వరదల, ఇతర విపత్తులను నివారించేందుకు నగరంలోని అన్ని విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్గా తీసుకుని విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఒక్కో విభాగం నుంచి ఒక్కో అధికారి బాధ్యత వహించేలా వ్యవస్థ ఉండాలని ఆదేశించారు . జూన్ 4 లోగా ఇందుకు సంబంధించి విపత్తు ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాళాల పూడికతీతలో నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేశారు.**(DESK)**